# కెటిల్

తాడిగిరి పోతరాజు

పొగ. ఇల్లంతా పొగ. నల్ల నిపొ ౦డి కొప్పు దాకా సుళ్ళు తిరుగుతోంది. వ ౦ కొట్టుకు పోయిన కప్పులో అక్కడక్కడ బూ దారాలు వేలాడుతుత్నాయి—దరిద్రానికి సం ౦తాల్లా.

పొయ్యి మీద "కెటిల్."

కెటిక్ క్రింద తడి కట్టెలు.

మండకుండ ఏడిపిస్తున్నాయి-ఇ ౦ చుట్టూ తిరుగుతూన్న పోలీసుల్లా గుండెల ౦ ఊపిరు లన్నీ కూడ గట్టుకొని "ఉఫ్" మని ౦ధీర్ఘంగా ఊదాడు అతను. "గప్"మని మం లేచి మళ్ళీ ఆరిపోయింది.

మళ్ళీ పొగ.

ఇంటినిండా పొగ.

పొగలో కళ్ళు కనబడటంలేదు ఊపి రాడ టంలేదు. కళ్ళు నలుపుకొంటూ త ౦ బయటి కొచ్చాడు అతను. అప్పుడే తెల్ల ౦ ౦తోంది.

పొగలు.

ఎమర్జెన్సీ పొగలో ఊపిరాడని ౦జలు.

రయ్ రయ్ మంటూ తిరుగుతు న్న పోలీసు వ్యాన్లు "టక్-టక్" అంటూ కద ౦తూన్న, పోలీసు బూట్ల కదలికలు. మునిసి ౦టీ వాళ్ళు కుక్కలను ఎక్కించుకు పోయినట్లు నువజల్లెడ లున్న "బ్లూ" పోలీసు వ్యాన్లు ౦నుషులను ౦౦చుకుపోతున్నాయి.

"ఇంక్విలాబ్....జిందాబాద్....

విప్లవం....వర్ధిల్లాలి"....పరుగె ౦ తూన్న పోలీసు వ్యాన్లు అరుస్తున్నాయి. త హోటల్ ముందుగా పోలీసు వ్యాన్లు వెళ్లిపో య్యాయి. మలుపు తిరిగిందాక రెప్ప వాల్చక ౦టి వైపు చూశాడు అతను-లుంగీ నడుంపై ౦ఎగ కట్టు కొని. పోలీసువ్యాన్లు కనుమరుగైపో య్యాయి. దుమ్ము రేపుకొంటూ పోతున్న పోలీసు వ్యాన్లలో విద్యార్థుల కంఠాలు ౦ ౦వ్యగ్రంగా అరుస్తున్నాయి.

"ఏమాయవయ్యా.. ఛాయి ఏం జేత్తివి," ....ఛాయికి ఆర్డరిచ్చిన,నల్గురు ప్రయాణికుల్లో, ఒకరు హెచ్చరించారు.

వాల్గు వైపులా వాల్గు మేకులు భూమిలో పాతి దానిపై అమర్చిన చెక్కపై ౦ళ్లు పెట్టు కొని కూర్చొన్న ప్రయాణీకులు " " కోసం ఎదురు చూస్తున్నారు.

వాళ్ళ మాటలు పట్టించుకోలేదు ౦తను.

అతని కళ్ళలో ఆవేదన- ౦రుక ౦న వెను తిరిగి తడికదాటిలోని కెళ్ళాడు.

అది రెండు నిట్టాడుల ౦రిల్లు. ఒక నిట్టాడిభాగంలో సంసారం రెండవ భాగంలో కిచెన్, దానికి ఎదురు ఉన్న పంచలో బెంచీల్లాంటి చెక్కలు- ౦నుషులు కూర్చోటానికి. ఆ బెంగలకు బం ౦ వైపు బొంగులకు హోటల్ సైన్‌బోర్డు వ్రేలాడు తోంది.

"నవయుగ టీ స్టాల్."

ప్రొ॥ వీరయ్య అన్న అక్షరా ౦ రంగు పోయి అస్పష్టంగా కనిపిస్తున్నాయి గాలిలో ఊగుతూన్న ఆ బోర్డు ఇప్పుడో అప ౦ో తెగి పడటానికి సిద్ధంగా ఉంది. దాని ౦ సరిగా క్రింద నేలపైన బక్కెటు ఉంది-నీళ్ళు ౦ంపి.

దాని ప్రక్కన పెద్ద నాపరా౦ బండ.

"మన మల్లయ్యను పోలీసులు మోటా రులో ఎక్కించుకొని ఎక్కడికో ౦కొని పోతు న్నారు... ఇంకా వానిజంట ౦ స్టూడెంట్ పోరగాళ్లున్నారు" లోపలివైపు ౦డికభాగంలో కూర్చున్న భార్యనుద్దేశించి వీర ౦య్య అన్నాడు

"ఇందాకటి ల్లోల్లి అదేనా స్టూడెంటు పోరగాళ్ళు పొద్దుపొద్దున్నే ౦రుసుకుంటా పోతాన్నారు... ఏందానుకున్నా !..." శనగ' పిండి పిసుకుతూన్న అతని భార్య ౦ పళ్ళెం అవత లికి జరిపి లేచి నిలబడ్డది. లో ౦ల 'చాయి' గ్లాసులు కడుగుతూన్న ఇద్దరు ఆ ౦పిల్లలు తమ తండ్రి పెదవులపైన దృష్టి నిలి ౦రు.

"మన మల్లయ్యేనా? ను ౦వ్వ సరిగా చూశావా?".... ఆమె కంఠ ౦ ౦ో ఆవేదన. "వలేసి చేపలు పట్టినట్టుగా పట్టుకు ౦న్నారు.నిన్న రేత్రి మనోడ్ని పట్టుకున్నాక, ౦ ౦ రేత్రి పిల్ల గాల్లందర్ని నిదరమంచాలమీద లేపుకొచ్చి రాత్రంతా పోలీసుశేషన్‌కో ఉ ౦ ౦సినట్టుంది. ఇప్పుడు వాళ్ళందర్ని ౦టో ౦ ౦ పోతాన్రు మళ్లీ..ఇప్పుడు నువ్వఇన్నా -కేక ౦ ౦....అదుగో పిల్లగాళ్ళ కేకలు.... ఇను.... ఇంకా ఇనొత్త న్నాయి.".... అతను మెడ ప ౦ ౦కు వంచి చెవులు రిక్కించాడు. అతనితో ౦ ౦టు భార్యా పిల్లలూ, ముగ్గురూ, కళ్ళు పెద్ద ౦ చేసుకొని దూరదూరంగా వెళ్ళిపోతూన్న నినాదాలను వినసాగారు.

....ఇప్పుడే మేల్కొంటూన్నపట్ట ౦ ౦ పు వీధుల్లో నుండి క్రమేపి నినాదాలు వి ౦ ౦పించకుండా పొయ్యాయి.

మళ్ళీ నిశబ్దం— స్మశాన ల ౦ంటి నిశబ్దత.

ఎవరి పనులు వాళ్ళు చే ౦ ౦కోసాగారు. పొయ్యిలో కట్టెలు ౦గదోసి ౦ ౦ళ్ళీ గట్టిగా ఊదసాగాడు. ఊదుతున్నకొద్దీ ౦ ౦ప్పరాజుకో సాగింది. రాజు కొంటున్న నిప్ప ౦ ౦వ్వలు పొగ తో పైకి లేచి, పైపైకి పోసాగా ౦యి.

అతని కనుబొమ్మలపై బూడిద రేణువులు.

అతని కళ్ళల్లో మంటలు.... జ ౦ ౦లలు.

"పిల్లగాళ్ళను యాడికి తీసుకెల్ల ౦ ౦రంటావ్?" ....ఆమె అంది.

"నర్సంపేట డాక్ బంగలాకి ౦ లేకపోతే పాకల చెరువు డాక్ బంగలాకో.... మరి నాకు మాత్రం ఏంతెలుసు".... సమాధానమిచ్చాడు అతను,

"ఏమాయనయ్యా.... నువ్వు 'ఛాయి' తెచ్చేలోగా మాకు 'రాయగూడెం' బస్సు దాటిపోతది.".... 'టీ' కోసం ఎదురుచూస్తూ న్న ప్రయాణీకుల్లో ఒకరు మళ్ళీ హెచ్చరిం చాడు,

"ఇగో....వత్తన్నా...."

"ఛాయి సింగలా... పుల్లా"... గ్లాసులోకి కెటిల్ వంచుతూ వాళ్ళను ప్రశ్నించాడు.

"సింగలే"... సమాధానం.

గ్లాసులో సగానికిపైగా 'టీ' వంచి వాళ్ళి చ్చిన రూపాయి జేబులో వేసికొని 'కెటల్' ను మళ్ళీపొయ్యిమీదపెట్టి భార్యకేసి తిరిగాడు.

"ఏదో ఒకరోజు మన మల్లయ్యను పోలీ సులు పట్టుకపోతారను కొన్నదేగా? ఇయ్యాల ఆ రోజు వచ్చిందనుకో"....... భార్యను ఊర డించే ప్రయత్నంతో సంభాషణ ప్రారంభిస్తూ పలికాడు.

ఆమె పిండి పిసుకుతూన్న బేసిన్‌ను ప్రక్కకునెట్టి నిశ్చలమైన చూపులతో గోడ కేసి చూస్తూ కళ్ళు ఒత్తుకోసాగింది. పిండిపిసికిన వేళ్ళు తెల్లగా ఎండిపో సాగాయి. భర్త మాటలు విని చూపు మరల్చుకుంది. కళ్ళు పెద్దవి చేసుకుని నిశ్చలంగా అతనిని చూడ సాగింది.

"ఎందుకలా మిడిగుడ్లు పెట్టుకుని సూత్తా వ్?.... నల్గురితో నారాయణా అన్నారు. అందరి పిల్లలతో పాటు మన వాడు. నువ్వొ క్కదానివేకన్నావా కొడకుని? ఈలోకంలో అందరి తల్లుల్లో నీ వొక్కదానివి.... పిండి గలుపు .... పిండిగలుపు .... ఆడికోసం ఏడు త్తాకూసుంటే తిండొత్తదా ఏంది? ఏం సెత్తారీ పోలీసులు,....నాల్గరోజులు లా కప్పులో కూసో బెట్టి ఇడిసి పెడతారు. ఛే పోతే ఈల్లందరికీ కూడూ కమ్మూ సూడాలంటే పెబుత్వానికి మాత్తరం మాటలంటే...."తన మనో వ్యథను ఆమె పసికట్టకుండా జాగ్రత్తపడుతూ, ఆమెను ఊరడించే ప్రయత్నంలో నిర్లక్ష్యంగా మాట్లాడ సాగాడు.

"అసలు వాడినని లాభంలేదు. నిన్నను కోవాలి.... నువ్వే వాడికి రాజకీయాలు నేర్పి

పెట్టింది. ఏ ఇంటిలోనైనా తండ్రి ఋనవాడు మనకీ రాజకీయాలొద్దు – పార్టీ లొద్దని.... కొడుకుని ముందలిచ్చి బుద్ధి చెబుతాడు. మన కొంపలో ఇదొక ఇద్దూరం. వాడికన్నానువ్వే ముందురుకుతావ్. ఇదొక ఇపరీతం ఏ పార్టీ ఏ గంగలో కలిత్తే మనకేంది? ఎంగిలి గిలాసలు కడుక్కొని బతికే వాళ్లం. మనకెందుకీ రాజకీయాలు?...."

"అదే నేనూ, అంటన్నాను.... ఈ ఎంగిలి కప్పులు, గిలాసలు ఎన్నాళ్లు కడగాలాని. ఈ దేశం మారాలి, ఈ దేశంతో బూమీ పుత్రా మనందరివీ కావాలి. ఈ దేశం ఎవడి తాతగాడి సొమ్ముకాదు తెలుసా?" ఈ వ్యవస్థమీద కోపంతో కుతకుతలాడి పోయాడు.

తడికకు ఓరగా ఆనుకొని భర్తను చురచురా చూడసాగింది. రెండునిముషాల మౌనం పిమ్మట అతను పెదవులులోనికి ఒత్తుకొని మళ్ళీ పలికాడు కోపం తగ్గించుకొని.

"నీకు కడుపు తీపి అట్టని పిత్తందికానీ, నాకయితే అది గూళ్లేదే? పేదపెజలం.... మనమే సెయ్యకపోతే, మనకోసం డబ్బున్న వాళ్ల పిల్లలు, గొప్పోళ్ల పిల్లలూ త్యాగాలు సెయ్యరు.... ఎంతమంది డాక్టరు బాబులూ, ఎంతమంది ఇంజనీరు బాబులూ నేల కొరిగి పోలేదు – ఇట్ల వలలో మన మల్లయ్యను కూడా దేశం కోసం ఇడిసి పెడదాం....మనం మనసు సంపుకోవాలి...."

అతని కళ్ళలో తిరుగుబాటు కిరణం

అతని మాటల్లో పొంగులు వారు తూన్న ఆవేశం. గట్టిగా ఊపిరి పీల్చుకొన్నాడు.

వీరయ్యకు యాభై ఏళ్ళు పైబడినాయి. యాభై ఏళ్ళుపైబడినా వీరయ్యకు కండబలం తగ్గలేదు. గుండెబలం సంగతి వేరే చెప్పవలసిన పనిలేదు. ఎన్ని సార్లు పోలీసులు స్టేషనుకు రమ్మన్నా విసుగు విరామం లేకుండా స్టేషన్‌కు పోతూనే ఉంటాడు. పోలీసులు లోగడ ఎన్నో సార్లు తన కప్పులూ సాసర్లూ, గ్లాసులూ రోడ్డుమీద పడవేశారు. హోటల్‌లో బెంచీలు, తడికలూ ఊడదీసి కుప్పబెట్టారు.

అయితేనేం ? పోలీసులు వెళ్ళిన మరుక్షణంలోనే తను అన్నీ సర్దుకొని మళ్ళీ టీ అమ్ముకొనే వాడు. ఆయన తన చిన్నతనం నుండే ఎర్ర జెండా పట్టుకొన్నాడు. ఉగ్రవాద రాజకీయ పక్షం వైపు వెళ్ళాడు. అదే కారణంగా తన హోటల్ పోలీసు రెయిడ్స్‌కు, మున్సిపాలిటీ దాడులకు గురికాక తప్పలేదు.

తన హోటల్-"నవయుగ టీస్టాల్"-తనకు గర్వకారణం. ఖమ్మం పట్టణపు నడిబొడ్డుపై ఉన్న ఈ టీ స్టాల్ కేవలం టీ స్టాల్ కాదు. ఇది. రాజకీయాల రచ్చబండ.

సమాజంలో మార్పు కోరే విద్యార్థులకు విప్లవ మేధావులకు, ఇది కూడలి. కరపత్రాలకు ఇది నిలయం.

తను పెద్దగా చదువుకోకపోయినా, కరపత్రాలు పంచి పెట్టటం—గోడల మీద వ్రాయటానికి, రంగు డబ్బాలూ, నిచ్చెనలు మోయటం -బహిరంగ సభలకు బొంగులు పాతి మీటింగు సన్నాహాలు చెయ్యటం-అలగా జనాన్ని బహిరంగ సభలకు పిలుచుకురావటం—మొదలైన కార్యక్రమాల్లో చురుగ్గాపాల్గొన్నాడు. ఉద్యమానికి తాను చెయ్యగలిగిందంతాచేశాడు. తత్ఫలితంగా తన హోటల్ పోలీసు నిఘాకుగురై, తను పోలీసు చిత్రహింసలకు గురై, ఎన్నో కష్ట నష్టాల పాలయ్యాడు.

అయినా తను చలించలేదు. తన పంథాను మార్చుకోలేదు. పోలీసులకు లొంగి పోయి పోరాటాన్ని విస్మరించలేదు. బ్రతుకుతో రాజీ పడి తన ఆశయాన్ని ఒదులుకోలేదు.

నిన్న అర్ధరాత్రి తన కొడుకుని పోలీసులు అరెస్టు చెయ్యటంవలన తాను కొంత చలించినా గుండె నిబ్బరం చేసుకొని వేకువజామున లేచి తన వృత్తి ధర్మంలో నిమగ్నమై పొయ్యాడు. కానీ మనస్సు మాత్రం పనిమీద నిమగ్నం

## తెరల వెనక

జర్రిలా పాకింది
దీపం కాంతికే
గోడమీదికి నీడ
బొమ్మ గీద్దామని
దగ్గరకు వెళితే
కాళ్ళ బేరానికొచ్చింది!

లలితా ప్రసాద్

కావటంలేదు.

"కెటిల్" క్రింద కట్టెలు ఎగదోసి తనకు ఎదురు కాబోయే అని వార్యమైన బాధలను ఊహించుకుంటూ వీధుల్లోకి చూశాడు.

చిన్న చిన్న బోడి కొండల మధ్య నుండి సూర్యుడు ఆకాశానికి ఎగబ్రాకుతున్నాడు. రోజుల సంచలనం మొదలైంది వీధుల్లో నడుము విరిగే గంపలు నెత్తిన పెట్టుకొని కూరగాయల వాళ్లు మార్కెట్టు వైపు చక చకా నడుస్తున్నారు. ఇంగ్లీషు, తెలుగు దిన పత్రికలు ఇళ్ళల్లోకి విసిరపోతున్నాయి సైకిళ్ళు. టర్నింగ్‌లో ఉన్న ఎయిర్ కండిషన్డ్ హోటల్ ముందు, వృత్తి రీత్యా రాజకీయ నాయకులైన పెద్ద మనుషులు పేపర్లలో తలలు దూర్చి, కారా కిళ్ళీలతో పాటు రాజకీయాలను నమిలి బజార్లన్నీ ఎర్రగా ఊశి పారేస్తున్నారు.

తన హోటల్ దగ్గరగా కారు ఆగుతూన్న శబ్దం విని భుజాలమీదుగా తలతిప్పి వెనక్కి తిరిగి చూశాడు.

పోలీస్ వ్యాన్ !

రెడ్ రోప్స్.... బ్లూరోప్స్... వాటి ప్రక్కనే ఇంగ్లీషు అక్షరాలతో కూర్చిన ఇత్తడబిళ్ళలు వారివారి హోదాలు భుజాలపై ధగధగా మెరుస్తున్నాయి. అందరూ ఒక్కసారే దిగి ఎట్మాస్‌ఫియర్ క్రియేట్ చేస్తున్నారు.

"నువ్వేనా వీరయ్యంటే"... డి.యస్.పి. అన్నాడు

"అయ్యా"...

"ఛాయి అమ్ముకొని భార్యాపిల్లలను పోషించుకోక, అన్నీ నఖరాలు... నీ కెందుకురా రాజకీయాలు... ఏమేమి పుస్తకాలు దాచావ్ లోపల"...

"పుస్తకాలు పోయినసారి రెయిడ్ చేసినప్పుడే అన్నీ పట్టుకెళ్లారు... ఇప్పుడేమీ లేవు".

"లెవ్వనక, ఉండయ్యంటార్రా మీరు... మీ రోజులు దగ్గరపడ్డాయి బిడ్డా"... అంటూ రెయిడ్‌కోసం కనుసైగ చేశాడు- చేతిలో కర్రను లోనికి చూపించి.

బిలబిలమంటూ పోలీసులు లోపలికి పొయ్యారు.

రంగుపోయిన పాత ట్రంకుపెట్టెలు, ఓ జాజి చెక్కపెట్టె తీసికొచ్చి నడివీధిలో పడవేశారు ఆఫీసర్ ముందు. వాటిల్లో వెలిసిపోయిన పాతగుడ్డల మధ్యనుండి పాత కరపత్రాలు, భగవత్‌సింగ్ జీవితచరిత్ర, నాల్గయిదు తరగతులకు చెందిన టెక్స్ట్‌బుక్కులు చిన్నపిల్లల కస్తూరితో కూడిన నోట్‌బుక్కులు విదిలించి పోలీసు ఆఫీసర్ గారికి అందించారు ఇద్దరు కానిస్టేబుల్స్. ఆ పుస్తకాల పేజీలన్నీ తిరగేసి ఒక నిర్ణయాని కొచ్చిన ఆఫీసర్ గారు వాటిని వ్యాన్‌లో పెట్టమని ఆజ్ఞాపించాడు.

"కుక్క... వ్యాన్‌లో కూర్చో"...

తోటి మానవునికి జరిగే అన్యాయాన్ని ప్రతిఘటించాలనే చైతన్యంలేని అమాయకపు ప్రజలు అప్పటివరకూ అల్లంతదూరాన నిలబడి తతంగమంతా నిక్కినిక్కి చూసి, పోలీసు వ్యాన్‌కు దారినిస్తూ ప్రక్కకు తప్పుకున్నారు.

o o o

సెంట్రల్ ప్రిజన్-వరంగల్

సెలులోపల...

ఎత్తయిన జెయిలు గోడలమధ్య విముక్తి కోసం గింజుకుంటున్న మానవులు.

పీడితజన విముక్తికోసమై, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకోసమై పోరాటం సలిపిన వ్యక్తులు కటకటాల వెనుక క్రుమ్మగిపోతున్నారు.

ఓ రోజు ఉదయం.

ఎనిమిదిన్నరగంటలు. డిటెన్యూలందరూ కాఫీగ్లాసులు ఒచేత్తో పట్టుకొని మరొకతో కంచాలు పట్టుకొనిపాలకూర మళ్ళల్లో కూలబడ్డారు– ఉదయపు లే ఎండలో, పాలకూర మళ్ళలో ఖైదీలు పారలతో తవ్వుకుంటూ మళ్ళుకడుతున్నారు.



"కొత్త డిటెన్యూలు వచ్చారంట గేటు లోకి...."

మళ్ళల్లో కూర్చుని నింపాదిగా కాఫీ తాగుతున్న డిటెన్యూల మధ్య ఈ వార్త ప్రేలింది.

"వెరీగుడ్.... దట్స్‌ఫైన్...ఫైన్"

"బాగుంది బాలా బాగుంది..." గోల... గందరగోళం. కంచాలు కొట్టిన శబ్దం. ఏడ్వ లేక నవ్వుతున్నట్లుగా గొల్లున నవ్వులు. అర్థంలేని పిచ్చినవ్వులు. నవ్వవలసిన అంశం కాదది. నవ్వును ప్రేరేపించే విషయంకాదది.

"నీ యవ్వ.... ఇంకా ఎంతమందిని తోసు కొస్తారో లోనికి. ఈ రకంగా రోజుకి ఇద్దర్ని ముగ్గుర్ని లోనికిపంపిస్తే ఈ జైలు చాలొద్దూ?

"ఈ జైలు చాలకపోతే ఇంకా పదిజైళ్ళు కట్టించుకుంటారు.... నీ కెందుకు దిగులు నడ తావ్?.. డబ్బు చాలకపోతే అమెరికానుండో, రష్యానుండో అప్పు తెచ్చుకుంటారు వాళ్ళు... నీకేమిటంట బాధ." మరొకరి సమాధానం.

మళ్ళీ నవ్వులు— కేకలు.

"కొత్త డిటెన్యూలు వచ్చారని ఎవరు చెప్పారు. ఇంత పొద్దుగాల."

"రెహమాన్ చెప్పాడు."

"అయితే రెహమాన్ వద్దకు పోదాం పదండి"

కూరపాదుల్లోంచి లేచి, లుంగీలు దులుపు కొని అందరూ పోలోమని యు. టి. వార్డు వైపు నడిచారు. యు. టి. వార్డంటే అండర్ ట్రయిల్స్ వార్డని దానిపూర్తి పేరు. శిక్ష పడకముందు విచారణ నిమిత్తమై తీసుకు రాబడిన వ్యక్తుల కోసమై ఏర్పరచినవార్డు. డిటెన్యూలు అధిక సంఖ్యతో రావటం వలన ఆయా వార్డులన్ని ఖాళీచేయించి డిటెన్యూలకు కేటాయించారు. యు. టి. వార్డులో అర్ధ చంద్రాకారపుముఖద్వారం. ముఖద్వారంలో బిగించబడిన ముదురుపచ్చరంగు తలుపు.

తలుపు ఓరగా తెరచిఉంది.

రెహమాన్ జైలు పోలీసు సిబ్బందిలో ఒకడు. డిటెన్యూలకు కావలసిన బియ్యం, కూరగా యలు, సిగరెట్లు తదితర అవసరాలను కొను గోలుచేసి, లోనికి సరఫరా చెయ్యటానికి నిర్దేశించబడిన కానిస్టేబుల్. ఇతను అందంతో కలుపుగోలుగా ప్రవర్తిస్తుంటాడు. వెడలు వాల్చుకున్న కోళ్ళు అతని కుడిచేతిలో వ్రేలా డుతున్నాయి. మరొక చేతిలో కూరగాయల సంచి.

అప్పటికే అతనిచుట్టూ కొందరు డిటెన్యూలు ప్రోగయ్యారు.

"కొత్తగా వచ్చిన వాళ్లు తండ్రీ కొడుకు లంట. ఇద్దరూ ఉగ్రవాదులేనని డిటెన్షన్ లోకి పంపారు. తండ్రికి యాభై ఏళ్లుంటాయి. కొడుక్కి ఇరవై దాటి వుంటాయి. రాత్రి ఖమ్మం నుండి ట్రెయిన్‌కు తీసుకవచ్చారు. డిటెన్యూలనిజైలరు రాత్రి డ్యూటీలో లేనం దున రాత్రంతా గేటు బయటనే ఉంచి ఈ

దయం లోనికి తీసికొచ్చారు—వాళ్ళను"... రెహమాన్ చెప్పుకుపోతున్నాడు.

"అయితే, తండ్రీ కొడుకు వచ్చారన్న మాట........ రేపు అతని భార్యనీ తమ్ముమ్మ పిల్లలను కూడా జైల్లో పెడ్తారు.... ఇక వాళ్ళు జైల్లోనే కాపురం పెట్టెయ్యా వచ్చు" బొక్కివోటి పోలీసు ఛలోక్తి విసిరి, పళ్ళులేని నల్ల చిగుళ్ళు బయట పడేలా పగలబడిన నవ్వాడు

గొల్లున నవ్వులు మళ్ళీ.

"ఏరీ మరంకా పంపలేదే వాళ్ళనిలోనికి" తురతతో ఒక కంఠం అడిగింది.

"లోనికి రాక గోతే బయటికి పంపటానికా, వాళ్ళని [illegible] తెచ్చింది" బొక్కివోటి పోలీసు మరొక విట్ వేశాడు.

"అదిగో మంచాలొస్తున్నాయి"

రహమాన్ రేడియో రూమ్ వైపు దృష్టి సారిస్తే అన్నాడు" అందరూ అటువైపు దృష్టి సారల్చారు.

హాలుమూలలో ఆ రెండు మంచాలు ఏర్పా టుచేశారు.

అంతలోనే జెయిలర్ కొత్త డిటెన్యూలను వెంట పెట్టుకొని హాల్లో ప్రత్యక్షమయ్యాడు. రెండురోజులుగా నిద్రాహారాలు లేక వాళ్ళిద్ద రి కళ్ళులోనికి పీక్కుపోయి కాంతి విహీనంగా ఉన్నాయి. స్నానపానాదులు లేక బట్టలు ముట్టుకలూ ఎర్రదుమ్ముతోనిండి ఉన్నాయి. ఒకరు వ్యక్తి వయస్సు మళ్ళిన వాడు-ముతక లుంగీ, చొక్కాతో ఉన్నాడు. రెండవ వ్యక్తి యువకుడు గీతల పంట్లాం — స్లాకు షర్ట్ వేసు కున్నాడు

"వీళ్ళిద్దరూ కొత్త డిటెన్యూలు - తండ్రీ కొడుకులట-ఈరయ్యగారుకొడుకుమల్లయ్య" పరిచయం చేసిన జెయిలర్ వెళ్ళిపోయ్యాడు.

తండ్రీ కొడుకులిద్దరూ బిక్కముఖాలు వేసి తమ చుట్టూ ఉన్నజనాన్ని పరిశీలన గా చూశారు. వాళ్లను చూడటానికి సమావేశ మైన పాత డిటెన్యూలు మంచాలపై చతికిల బడారు. కొత్తగా వచ్చిన తండ్రి కొడుకులకు స్నానానికి టవలు, సబ్బూ అందించారు. ఇద్దరూ స్నానం ముగించుకొని వచ్చాక వారిని బయట పరిస్థితిని గూర్చి, అత్యవసర పరిస్థితికి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను గూర్చి, సత్వ అణిచి వేత చర్యలను గూర్చి వివ రాలు తెలిసికోవాలని, ఏవేవో ప్రశ్నలడగాలని కుతూహలం. వాళ్లుస్నానం ముగించు కొనేలోగా మెస్ లీడర్ వెంకన్న అందరికి 'టీ' సిద్ధం చేసి కెటిల్‌లో పోసి స్టూలుపై పెట్టాడు.

'స్టూలుపై కెటిల్'

దానిచుట్టూ వలయాకారంగా డిటెన్యూలు. అందులో ఇద్దరు యంయల్.ఏలు, ఒక యం. ఎల్.సి- తదితర ప్రముఖులు. ఈ ప్రముఖు లతో ప్రారంభించి అందరికీ 'టీ' అందించాడు వెంకన్న.

త్వరలో స్నానం ముగించుకొని వచ్చిన యువకుడు మల్లయ్యకు వెంకన్న 'టీకప్' అందించాడు. ఒక్క గుక్కలో ఆ టీ గొంతు లోపోసుకొని ఖాళీకప్పు క్రిందపెట్టకుండ వేళ్ళ మధ్యనే పట్టుకొని ఆ 'టీ' చాలదన్నట్లు గా కెటిల్ కేసి చూడసాగాడు ఆ అవస్థ గ్రహిం చిన వెంకన్న చొరవ తీసుకొని "ఇంకొంత తాగుతావా ?".... అని అడిగి కప్పు పొంగి పొయ్యేలా 'టీ' పోశాడు. ఛాయి త్రాగిన మల్లయ్య పాతడిటెన్యూల ఇంటర్వ్యూకి సిద్ధ పడ్డాడు.

డిటెన్యూలు ఖమ్మంజిల్లాలోని రాజకీయ ఉద్యమాలనుగూర్చి, ఘర్షణల పేరిట మరణిం చిన విద్యార్థులను గూర్చి, జైలుకు రిమాండ్‌కు పంపకుండ పోలీసు లాకప్పులో క్రుగ్గిపోతున్న విద్యార్థులను గూర్చి, విద్యార్థి ఉద్యమాలలో ఉన్న వైరుధ్యాలనుగూర్చి ప్రశ్నలడిగారు.

అతను కొన్ని ప్రశ్నలు అర్థంకాక తికమక పడ్డాడు. తెలిసినవాటికి క్లుప్తంగా ముక్తసరిగా సమాధానమిచ్చి, కొన్ని ప్రశ్నలను దాట వేసి, గోడ కానుకొని మౌనంగా కూర్చుని కూరిప్పాట్లు పడసాగాడు.

"రాత్రంతా నిద్రలేనట్టుంది .. పొయ్యి పడుకో",.. వెళ్ళటానికి అనుమతిచ్చారు.

స్నానం ముగించుకున్న వీరయ్యకు ఒక పెద్దగ్లాసులో 'టీ' సిద్ధంచేశాడు వెంకన్న. అతని సమయోచితమైన బుద్ధికి అందరూ అభి నందనలు తెలిపారు-

"బీడీ కాల్చుకుంటావా ?"— మర్యాద పూర్వకంగా అడిగాడు వెంకన్న.

"అవునన్నట్లుగా తల ఊపాడు. బీడీయిచ్చి అగ్గిపుల్లగీచి ఆ బీడీని అంటించి ఇంకా ఎక్కువ మర్యాద చేసిన వెంకన్న తనొక బీడి వెలిగించు కొన్నాడు. ప్రశాంతంగా నాల్గయిదు దమ్ములు పొగవిడిచిన వీరయ్యను మెల్లగా మాటల్లో దింపారు మిత్రులు.

పిచ్చాపాటీ అంతా మాట్లాడారు. రాజ కీయ వాతావరణంగూర్చి. వీరయ్య మేధావి కాదు కాబట్టి- డొంకతిరుగుడు సమాధానాలు చెప్పలేదు. అన్నిటికీ కుండబద్దలు కొట్టినట్టు తెగేసి చెప్పాడు. ఎన్ని కష్టాలొచ్చినా ఎర్ర జెండాని విడిపెట్టే ప్రసక్తే లేదన్నాడు. అత్యవసర పరిస్థితి ఎత్తివేసే ప్రశ్న లేదని ఒక వేళ అటువంటి అవకాశం ఉంటే దాని అమలు కు ఉత్తర్వులు జారీచెయ్యవలసిన అవసరం లేదని తన భాషలో చెప్పాడు.

ఆతరువాత సంభాషణ వ్యక్తిగతమైన జీవితవిశేషాలవైపు మలుపు తిరిగింది.

"మరి... వీరయ్యగారూ !... నిన్ను.. నీ కొడుకునీ జైల్లోపెడితే మరి ఇంటివద్ద నీ భార్యకు, తతిమ్మా పిల్లలకూ తిండితిప్పలూ ఎవరు చూస్తారు" జాలినిండిన కంఠం అడిగింది మూలనుండి.

"ఎవరు సూత్తారంటే ఏమనిసెప్పను?.... మామూలుగా నేను ఇంటి కాడున్నప్పుడు

కూడా వాళ్లను సుకంగా కూసోబెట్టి ాక లేదు - గొప్ప కుటుంబాలలోని ఆడవాళ్ళ కమల్లె....ఎనక గదిలో నా భార్య 'చాం' సేత్తది. దానిని నేను 'కెటిల్' లోనింపుకొని మా బజారులో ఉన్న దుకాణాల గుమస్తాలకు అమ్ముతాను. ఆడపాదడపా బస్సు దిగిన ప్యాసెంజర్లు కూడా మా హోటల్‌కు వత్తరు. నాకు ముగ్గురు బిడ్డలు - సిన్నది బళ్ళో సో తంది. వాళ్ళకు పిగ్గా సిన్నతనముా ఫు. గిరాకీదార్లు తాగిన ఎంగిలి గిలాసలు సెకకా కడిగి వాకందిత్తారు. మాకు ఆ 'కెటిలీ'నే ఃకు దెరువు.... అదే మా కన్నతల్లి ...."

"అయితే ఇదొక్కటే జీవనాధారమా ... ఇంకేమైన భూమీ పుట్రా?"

"అయ్యో! బూమీ పుట్రా ఉంటే ఇక ఏదే ముంది?.... మాకు ఈ 'కెటిలీ' కాక ఇంకొక జీవనాధారం కూడా ఉంది. అదేంటంటే క్యారం బోర్డు. కాలేజీ పిల్లగాళ్ళు పనీపాటా లేని అవారాగాళ్ళు మా హోటల్ వద్దు కూర్చోని రోజంతా 'లటుకుటు' మనిపిళ్ళ ాడు కుంటారు. ఒక్కొక్క బోర్డుకొక్క చా నా పైసలిత్తారు. రోజా అయిదారు రూపాయలు తెచ్చిపెడతది ఆ బోర్డు....అంతే ఆ కెటిలీ. ఈ క్యారం బోర్డు .... ఇవే మాకు బూమీ .... పుట్రా! ...."

"అయితే మీరిద్దరూ జైల్లో ఉన్నారనీ ఆడ మ' పి 'కెటిలీ' పుచ్చుకొని బ్రతగ్గలదంటా ?"

"అవును.... బతగ్గలదు.... కానీ ఎ ఈ పోలీసులతోనే తొల్లి. మళ్ళీ సీకిరెట్టు ుత్త కాలువ్నాయనో, పెబుత్వం బ్యాన సిన నవలలు, నాటకాలున్నాయనో లేకపోతే రక్స లైట్లు రాత్రి ఈ కరాక్కవ్నారనో.... ంన్ని పడిపియ్య కపోతే సరి.... వాళ్ళతోనే ఃిరి"

గట్టిగా బీడీ దమ్ములాగి పొగవిడిచి బీడీ ముసిరాళ్ళటావికై చిటికేసి కాళ్ళుముడుకుని కూర్చుని దీర్ఘాలోచనలో మునిగిపోయా డు-

"వాళ్ళకు [పతిఅయుపువట్లు తెలుసు. [ ులను లోంగదీసుకో పట్టకుంటారు .... డబ్బు ంజు కోడానికి, వాళ్ళను రాచిరంపాన పెట్ట ానికీ, ఈ అయుపుపట్టు పట్టుకుంటారు .... ఆ పట్టు దొరికిందంటే .... ఇక మూసుకోండి ాళ్ళ తడాఖా రాముపిలకను పిపికి తె మాయల‌ః ాటి పావం గిలగిలా కొట్టుకొన్నట్లు—"

లారీడ్రైవర్ని పతాయించదలచుకఏే - వాని "పి" బుక్కుగుంజుకొని స్టేషన్‌కు మ్మంటాడు కానిస్టేబుల్ పాల్.

రిక్షా వాడు రాంగుసైడుపోతే... సీటు తీసికొని చంకలో పెట్టుకొని మా వ లిచ్చే దాకా పడిపిత్తాడు.

---

"ఆ ఉప్పు జాడీలోంచి కొంచెం ఉప్పు ఆ కుంపట్లో చల్లండి, ఇంచక్క ఉంటుంది దీపావళి టపాకాయల సౌండు తెల్సిందా—ఏం !!" — సుధామ

---

కాలేజీ పిల్లగాళ్ళు డబుల్ సవ్వారీ పోతే.. వాల్‌పిన్ను పీకిగాలి దీసి నిలబడత్తాడు రాజీ కుదిరేదాకా.

తోపుడుబండిపై కూరగాయలు అమ్ముకునే వాళ్ళు మామూలు క్రింద కూరగాయ లివ్వక పోతే.... ఆ తక్కెడ; రాళ్ళూలాక్కుని స్టేషన్‌లో పెడతారు.... ఇక నా అసుమంటి సిన్న చిన్నటీ కొట్టు వాళ్ళయితే.... ఆ కెటిలీ ని.... కార్యం బోర్డును స్టేషన్‌లో పెట్టి, అందో పదో సేతిలో పెడితే తప్ప ఇడిసి పెట్టరు ... ఆ దొక్కటే ఇబ్బంది...." అంటూ బీడీ చివరి దమ్ములాగి అవతలపడవేసి అందరి ముఖాల్లోకి చూశాడు, విసుగా.

"పడుకోనియ్యండి .... పడుకోనివ్వండం" టూ డిటెన్యూ సోదరులందరూ తమ తమ బ్యారక్స్‌కు వెళ్ళిపొయ్యారు.

జైల్లో రోజులు "రోడ్డు రోలర్"లా నెమ్మదిగా దొర్లి పోతున్నాయి. మార్పులేని రోజులు. కాలం గడ్డ కట్టుకుపోయిన ఎత్తయిన కారాగారపు గోడల మధ్య ఉదయించని ఉదయాలు —ఆశల్లేని-రేపులు నిన్నటికీ, ఈ రోజుకూ, రేపటికీ వ్యత్యాసంలేని రోజులు.

రాత్రి ఎనిమిది గంటలకు లాకప్-కప్పు తాళాలతో బిగించిన తలుపుల వెనుక నిద్రపట్టని రాత్రిళ్ళు-అర్ధంలేని పవళ్ళు

---

"పోజు!! ఎప్పుడూ లేంది ఈపాటు ఇలా దీపావళి ఆటంబాంబు ఎలా కాల్చారని ఆశ్చర్య పోతున్నారా అబ్బాయి మమ్మల్ని హిప్నటైజు చేశాట్ట" -సుధామ

---

ఉదయం ఆరుగంటలకు లాకప్ నుండి -రిలీజ్

ఆ రోజు ఉదయం యధాలాపంగా లాకప్ తాళాలువోళ్ళు తెరచుకున్నాయి. డిటెన్యూలు కాలకృత్యాలు తీర్చుకొని గ్లాసులు పట్టుకొని, డైనింగ్ హాలులో బెంచీలపై, టేబుల్స్‌పై వివిధ భంగిమలల్లో కూర్చున్నారు. మెస్ లీడర్ వెంకన్న అందరికీ "టీ" పోసి "కెటిల్" బల్ల మీద పెట్టి కిచెన్ లోనికి వెళ్ళాడు. వార్డర్ వచ్చి ఉత్తరాలు అందించి వెళ్లాడు.

గత రెండురోజులుగా ఎడతెరిపిలేని ముసురు.

బయట కాలుపెట్టటానికి వీలులేకుండా జైలు ఆవరణ అంతా తడి తడిగా ఉంది ఆ రోజు సూర్యుడు కనిపించి బయట నీరెండ కాయ సాగింది. వెచ్చదనం కోసమై డిటెన్యూలు "టీ" గ్లాసులు పట్టుకొని ఎండలో వరసగ్గా కూర్చున్నారు గోడ ప్రక్క.

వీరయ్య ఒక్కడే డైనింగ్ హాలులో కూర్చు న్నాడు—కెటిల్‌పై చూపునిలిపి, టీ తాగటం మరచిపోయి అలానే దిగాలుపడి చూడసాగాడు.

"ఛాయి తాగు ఈరన్నా....ఇంటి కాడ మనుషులు యాదకొచ్చిన్రా! అంతే వస్తారు తియ్యి....రెండురోజులుపోతే అన్నీఅలవాటయి పోతయి. ఇంటి కాడ పెళ్ళాం పిల్లల్ని తలుసు

---

"హన్నా—నా సిగార్ పైపులో చిచ్చుబుడ్డి మందు కూరిందెవరూ ... ఆయ్" -సుధామ

---

కొని గుండె బలి సావటం కన్న ఇక్కడున్నన్నాళ్ళూ వాళ్ళను మరిసి పోవటమే మంచిదని నా నమ్మకం."-కిచెన్‌లో పొయ్యివద్ద నిలబడిన వెంకన్న బయటికి తొంగి చూస్తూ వీరయ్యను హెచ్చరించాడు.

ఉలుకూ పలుకూ లేకుండ వీరయ్య కెటిల్ కేసి చూడసాగాడు. అతని కుడిచేతివేళ్ళ మధ్య నలుగుతోంది—ఉత్తరం. అతని కళ్ళలో గిర్రున నీళ్ళు తిరుగుతున్నాయి. "కిచెన్" లో నుండి వ్యాపించిన పొగ డైనింగ్ హాలులో చుట్టుకో సాగింది. "ఈ కవలాక్కున్న కట్టెలు దమ్ము గొని సచ్చినట్టున్నాయి. రాత్రి పడుకోబోయ్యే ముందు లోపలేసుకోవాల్సింది"—అంటూ వెంకన్న కళ్ళు నులుముకుంటూ డైనింగ్ హాలులోకి వచ్చాడు.

"ఈరన్నా....ముఖమంతా అట్టా మారి పోయిందేమయ్యా!"-అరే ఉత్తరం వచ్చి నట్టుంది....ఏం సంగతి?... ఇంటి వద్ద విశేషాలేమిటి? అంతా మంచిగా ఉన్నారంటనా?".... అడిగాడు.

"మన బతుకులు మంచిగా ఉంటాయా ఎంకన్నా?....ఈ గడ్డ మీద పుట్టిన మనుసుల్లో పెట్టి పుట్టిన వాల్లు కొందరున్నారు. తాత ముత్తాతల కాడ్నించి, ఆస్తులూ, అధికారాలూ వాళ్ళ సేతుల్లోకి వత్తుంటాయి. ఇక నా అసుమంటి అలగాజనం ఉన్నారు. రెక్కాడితేగాని డొక్కాడని జనం. మన బతుకులు మారాలంటే ఇంకా ఎన్ని తరాలు మారాలో తెలియదు.... దున్నికొని బతుకుదామంటే చారెడు బూమి లేదు. ఏదైనా ఉద్యోగం సేసి బతుకుదామంటే సదువూ సంధెలేదు. నాకున్నదల్లా "కెటిలీ" ఒక్కటే. పొద్దునే ఆ "కెటిలీ" సుబ్బరంగా తోముకొని పొయ్యి మీద ఎక్కిస్తా....నన్నా నా కుటుంబాన్ని ఆకలి నుండి కాపాడే ధరమ తల్లి అదీ. నన్నూ....నా కొడుకునీ ఈడికి తీసు కొచ్చిన రోజున నేను దిగులుపడలేదు ........ ఆ కెటిలీ....ఉంటేసాలు.... బతుకుతారనుకొన్నా ....కానీ నాల్గురోజులకిందట పోలీసులు రెయిడ్ చేసి మల్లీ "కెటిలి" పట్టకపోయ్యారంట..... ఇదిగో... "సదువుకో...."ఉత్తరం అందించాడు వీరయ్య నిర్లిప్తంగా జైలు గోడవైపు చూస్తూ.

ఉత్తరంలో నాల్గువాక్యాలున్నాయి. పొగతో ఉక్కిరిబిక్కిరయిన వెంకన్న ఉత్తరం చదవలేకపొయ్యాడు.

డైనింగ్ హాలునిండా దట్టమైన పొగ.

దేశమంతా ఫాసిస్టు పొగలు.... పొగ!